గోపగాని రవీందర్

# చిగురు



శ్రీ

ప్రచురణ

గోపగాని రవీందర్

# చిగురు



శ్రీ
ప్రచురణ

**chiguru**

poems by gopagani ravinder

first edition : 2009

cover design : chinaveerabhadrudu

photo : ajit kumar

lay out : pallavi graphics

printed at :

samantha graphics, hyderabad

publisher:

Dr.p.vijayasree

96, navodaya colony, mehidipatnam, hyderabad.

040 - 2351 2688.

copies available at:

ramana sri

h.no.: 9-76/2, gussadigutta, utnoor, adilabad dist., 504 311.

ph: 93940 53472

&

all popular books shops

price : Rs. **30/-**

రమణకు

## ఇందులో...


మా మాట

కృతజ్ఞతలు

అంకురం చిగురిస్తున్నవేళ : వాడ్రేవు వీరలక్ష్మీదేవి 9

పర్యావరణ కవిత్వానికి కొత్త చేర్పు : గుడిపాటి 15

'ఎదురు'చూపు : స్నేహసాగర్ 20

**కవితలు** **23–70**

# మా మాట

మంచి సాహిత్యం అందరికీ అందుబాటులోకి రావాలనీ, ప్రపంచ సాహిత్యంలో ఉత్తమ రచనలుగా గుర్తింపబడ్డవి తెలుగులోకి కూడా రావాలనీ కోరుకుంటున్న సాహిత్యాభిమానుల్లో నేను కూడా ఉన్నాను. సాహిత్యమంటే నాకెంతో గౌరవం. మననీ, మన చుట్టూ ఉన్న సమాజాన్నీ ఆరోగ్యవంతంగా వికసించేటట్టు చేసే సాధనాల్లో సాహిత్యం కూడా ఒకటని నమ్ముతున్నందువల్ల ఈ 'శ్రీ ప్రచురణ'కు శ్రీకారం చుట్టాం.

మా మొదటి సమర్పణగా ఆదర్శభావాలు ఉన్న యువకవి గోపగాని రవీందర్ కవితా సంకలనం 'చిగురు' మీకందిస్తున్నాం.

రానున్న రోజుల్లో మీ ఆదరణతో మరెన్నో ఉత్తమ ప్రచురణలు వెలువరించగలమని ఆశిస్తూ

**డా. పి.విజయశ్రీ**

# కృతజ్ఞతలు

'అంకురం' తర్వాత వస్తున్న 'చిగురు' కవితా సంపుటి రావటానికి ప్రోత్సహించి సహకరించిన అందరికీ వందనాలు.

ఇందులోని కవితలపై తమ అభిప్రాయాలను అందించిన డా.వాడ్రేవు వీరలక్ష్మీదేవి, శ్రీ గుడిపాటి, శ్రీ స్నేహసాగర్‌లకు, తగిన సూచనలను, సలహాలను అందించిన శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, డా.ఉదారి నారాయణ, సామాజిక తత్త్వవేత్త శ్రీబి.ఎస్.రాములు, జాతీయ ఉత్తమ సినీగేయ రచయిత శ్రీ సుద్దాల అశోక్‌తేజలకు ధన్యవాదాలు.

ప్రజా సాహితి, వార్త, సోయి, తెలంగాణా కవిత-2007 పత్రికలలో, సంకలనాలలో నా కవితల్ని ప్రచురించిన సంపాదకులకు ప్రత్యేక ధన్యవాదాలు.

అందరిపట్ల ఆత్మీయ ప్రేమను పంచే డా.పి.విజయశ్రీ గారు 'శ్రీ ప్రచురణ' ప్రారంభించి నా కవితా 'చిగురు'ను సాహితీ ప్రపంచానికి పరిచయం చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారందరిని స్మరించుకుంటూ....

ఎందరో మహానుభావులు, అందరికి వందనాలు.

**గోపగాని రవీందర్**

# అంకురం చిగురిస్తున్నవేళ...

'దర్శనాద్వర్ణనాద్చాథా రూఢాలోకే కవి శ్రుతిః'
అని ఆలంకారికుడు కవి గురించి నిర్వచించాడు.

కవి గురించి, కవిత్వం గురించి మాట్లాడినప్పుడు చాలాసార్లు ఈ సూత్రవాక్యం గుర్తొస్తూ ఉంటుంది. ఎందుకంటే ఈ వాక్యానికి పైపైనే అర్థం చెప్పుకుంటే ఇది ఈ వేళ వస్తున్న ప్రతి పద బంధానికీ, దాన్ని వ్రాసిన వ్యక్తికీ సరిపోతుంది. చూడడమూ, చూసిన దాన్ని వర్ణించడమూ చేసేవాడు లోకంలో కవి అనే పేరుతో పిలువబడుతున్నాడని పై వాక్యానికి అర్థం. కానీ ఇలా పైపై అర్థాన్ని కాక ఇందులోని దర్శనము, వర్ణనము అన్న శబ్దాల అంతరాంతరాలలోనికి వెళ్ళి పరిశీలించినప్పుడు అసలైన అర్థం తెలుస్తుంది. అప్పుడు కవి అంటే ఎవరు? అసలు కవిత్వం అంటే ఏమిటో కొంతైనా గ్రహించగలుగుతారు.

'దర్శనం అంటే చూడడం, వర్ణనం అంటే వర్ణించడం. కాబట్టి చూసిన ప్రతిదాన్ని తనకు తోచినట్టు వర్ణిస్తే చాలు' అని కవి భావించి ప్రచారం చేసుకొంటున్న ఈనాటి సందర్భంలో మనము ఈ పదాన్ని కొంచెం లోతుగా విశ్లేషించుకుందాం.

ప్రతి మనిషికి తనదైన ఒక ప్రాపంచిక దృష్టి వుంటుంది. ఇక్కడ ప్రాపంచిక దృక్పథం అనడం లేదు. దృష్టి అంటున్నాను. తన అంతర్లోకపు గాఢతను బట్టి, విశాలతను బట్టి తనకి ఈ ప్రపంచం కనిపించే తీరు ఒక విధంగా వుంటుంది. సంకుచితమైన పరిధిలో జీవించే మనిషికి ఈ ప్రపంచం మరోలా కనిపిస్తుంది. ఈ విధంగా

ఈ ప్రపంచం ప్రతి మనిషికి అతనిదైన స్వభావాన్ని అనుసరించి కనిపిస్తుంది. కవితావేశం ఉన్న వాడికి ఈ లోకం ఒక అద్భుతమైన రంగుల ప్రపంచంగాను, కల్లోల నీరధిగాను, మబ్బుపట్టిన నిశి రాత్రి గాను అనేక విధాలుగా కనిపిస్తుంది. లోకంలోని ఆనందమంతా తనదేనని పరవశిస్తాడు. లోపల దుఃఖాన్నంతటినీ తాను అనుభవించి, దుఃఖంలో మునిగి, కరుణగా మార్చుకొని పలవరిస్తాడు. ఇది లోకాన్ని అతడు దర్శించిన తీరు. ఆలంకారికుడు పై సూత్ర వాక్యంలో చెప్పిన దర్శనం ఇదే. ఇంతటి స్పందనా శీలతలోంచి చేసిన దర్శనమే దర్శనం అని తెలుసుకోవాలి.

స్పందిస్తే చాలదు. ఆ స్పందనకు అభివ్యక్తి కావాలి. దాన్నే 'వర్ణన' అన్నాడు. ఈ మాటను కూడా ఎంతో విశాలమైన అర్థంలోనే వాడేడు. నవనవోన్మేషశాలినీ ప్రతిభ అని చెప్పి అటువంటి ప్రతిభతో కూడిన వర్ణన చేయగలవాడే కవి అని గ్రహించుకోవాలి. కవి అంటే ఇంత వరకు ఎవరూ చెప్పని విధంగా కొత్తగా చెప్పగలవాడు అని. గాఢమైన స్పందనే ఇటువంటి నిత్యనూతనమైన అభివ్యక్తిని ఇవ్వగలదనిపిస్తుంది. అందువల్ల గాఢంగా స్పందిస్తూ విశాలంగా విస్తరించగల హృదయం కవికి ముఖ్యం. అటువంటి వాని వ్యక్తీకరణే కవిత్వం అన్న ఆనాటి అలంకారికుడి మాటను ఏ నాటికీ కాదనలేం.

గోపగాని రవీందర్ జీవితం నుంచి తీసుకొగలిగినంత తీసుకొంటూ జీవిస్తున్న సంతుష్ట మనస్కుడు. ఇటువంటి సంతృప్త మనస్కత నుంచి కవిత్వం అరుదుగా వస్తుంది. అందుకే తన మొదటి పుస్తకం అంకురం తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు 'చిగురు' అనే ఈ కవితా సంకలనాన్ని మన ముందుకు తెస్తున్నాడు.

రవీందర్ చాలా ఏళ్లుగా నాకు తెలుసు. తొంభై నాలుగు నుంచి అంటే దాదాపు పధ్నాలుగేళ్ల నుంచి అతనిలో వస్తున్న క్రమపరిణామాన్ని

చూస్తూ ఉన్నాను. ఒక పల్లె నుంచి మొదలయిన అతని ప్రయాణం పట్టణాలు చూసింది. నగరాలు తిరిగింది. ఎందరో కవుల్ని, రచయితల్ని వారి సంస్కారవంతమైన, బలమైన భావాల ద్వారా దగ్గర చేసుకొంది. మరెందరో తన లాగే ప్రయానిస్తున్న బాటసారులను పరిచయం చేసింది. ఇది ఎంతో కొంత చాలా మంది జీవితంలో కూడా జరుగుతూ ఉంటుంది. కానీ రవీందర్ ఈ ప్రయాణం నుంచి ఎంతో నేర్చుకున్నాడు. ఎదిగాడు. జీవితానికి అర్థం తెలుసుకునే ఒక అన్వేషణను మొదలుపెట్టడంలోనే జీవితానికి అర్థం ఉందని గ్రహించుకున్నాడు. పైకి సంతుష్టి మానవుడిగా కనిపించినా లోపల అన్వేషి ఉన్నాడని ఈ పుస్తకం చెప్తోంది. అందుకే ఇందులోని కవిత్వంలో చిగురాకు పచ్చని కాంతులు కనిపిస్తున్నాయి.

ఈ పుస్తకంలో మొత్తం ఇరవై కవితలు ఉన్నాయి. వాటి అన్నింటికి దర్శనం, వర్ణనం అనే ఏకసూత్రత ఉంది. జీవితానుభవాన్నే నమ్ముకొని రాసిన కవిత్వం ఇది. వీటిలో ముఖ్యంగా చిగురు అనే కవిత క్లుప్తంగాను, గాఢంగాను, ఆ అనుభవాన్నే చెప్తోంది.

“ఆశ నిరాశల్లో
మోడు వారిన మనిషి
చీడను ధిక్కరించడం చిగురు”

ఈ పదాలు చాలా క్లుప్తంగా ఉన్నాయి. కానీ జీవితం పట్ల ఆశావాద దృక్పథం కోసం పోరాటం చేయడం గురించి సునాయాసంగా చెప్తున్నాయి.

మన చుట్టూవున్న ప్రపంచం నిరంతరం మాట్లాడుకుంటూనే ఉంది. పూర్వం కంటే నలుగురితో ఎక్కువగా, నలుగురి మధ్య ఉండి వారితో మాట్లాడుతూనే మొబైల్ ఫోన్‌లో మరొకరితో మాట్లాడుతూ ఉంది. మొబైల్ ఫోన్ సౌకర్యం విస్తరించినంతగా ఈ దేశంలో మరేది

విస్తరించలేదు. కానీ ఇక్కడ మనుషులు మనుషుల్లా లేరు. దాన్నే రవీందర్ ఇలా చెప్తున్నాడు.

“మనిషికీ మనిషికీ మధ్య
చైతన్యం దూరం కావడం
ఈ శతాబ్ది ప్రమాదం
మాటకు మాటకు నడుమ
మనస్సు వికసించడం చిగురు”

అంటూ ఎంతగా మాట్లాడుకుంటూన్నా సరే వారి మధ్య వికసించాల్సిన మనస్సుల గురించి హెచ్చరిస్తున్నాడు.

‘మా ఊరి బోధి వృక్షం’ కవితలోని చెట్టు మనందరి అనుభవంలోను ఉంటుంది.

“పారేసుకున్న బాల్యం ముచ్చట్లను
దృశ్య కావ్యం చేస్తూ మా చెట్టు”

అంటాడు. ఈ భావం నిజానికి మనందరిదీను. పాతదే కూడా. కానీ ఎంతో కొత్తగా వ్యక్తీకరించాడు. ఆ చెట్టును నరికే సందర్భం గురించి కూడా ఇలా అంటాడు.

“గ్లోబల్ రహదారిపై / ఊరి పరుగు
అడ్డం పడకున్నా / అడ్డుపడుతుందేమోనని
మా చెట్టు పై వేటు” పడిందని చెప్పి అందులోంచి కూడా తన ఆశావాదాన్ని ఇలా వివరిస్తాడు.

“అనుభవాల అంకురాలు/ చెట్లుగా ఎదుగుతాయి” అంటూ. వ్యక్తి కవిగా మారే సందర్భం ఇదే.

లోకమంతా పొగ కమ్మి ఉన్నప్పుడు, వాన జల్లు పడవచ్చుననీ, ఆ మూల మెరుపు మెరిసిందని చెప్పి లోకాన్ని సేదదీర్చ గల అనుకూల

దృక్పథం, అటువంటి హృదయం కల్గి ఉండగలగడమే వ్యక్తిని కవిని చేస్తుంది. ఇవాళ కార్పొరేట్ మాయాజాలం విద్యారంగాన్ని వ్యాపార రంగంగా మార్చేస్తున్న విధ్వంసం, ఆలోచనా పరుడయిన ప్రతి వాడిని అలజడికి గురిచేస్తుంది. చిన్న చిన్న వీధి బడులు, ఊరు బడులు అంతరించిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రాసిన కవిత 'ఊరు బడి'.

"వెయ్యి రెక్కలను చాచి

బాల్యాన్ని అక్కున చేర్చుకుంది" అంటాడు ఊరు బడిని. బాల్యాన్ని నిర్దాక్షిణ్యంగా హతమార్చే స్కూళ్ల నుంచి ఊరు బడి అలా నేరుగా నిలిచింది.

"ఒక తరానికి జీవం పోసి/ కొండలా నిలిచింది.

నిలబడడం గూర్చి నూరి పోసి/ విశ్వానికి నమూనాగా నిలిచింది."

ఈ ప్రపంచంలో నిలదొక్కుకోవడం వేరు. నిలబడగలగడం వేరు. ఊరుబడి నిలబడగలడాన్ని కూడా నేర్పుతుందంటాడు పై మాటల్లో.

ఫణి కుమార్‌గారు తన 'గోదావరి గాథల' ద్వారా ఉట్నూర్‌ను ఒక చారిత్రక స్థలం చేసారు. మొదటి సారి నేను ఊట్నూర్‌లో కాలుపెట్టినప్పుడు, ఇంద్రవెల్లి స్తూపాన్ని చూసినప్పుడు, మార్లవాయిలో హేమండార్ఫ్ గారి జ్ఞాపకాల గాలులు పీల్చినప్పుడు, గోదావరి గాథల్లో చదివిన చారిత్రక స్థలంలో తిరుగుతున్నట్టు అనిపించింది. రవీందర్ ఇప్పుడు మళ్లీ ఆ ఉట్నూర్‌ను తన కవిత్వంలో బంధించాడు. బంధిస్తూనే మనం ఆ అడవుల్లో తిరిగేలా తెరిచిపెట్టాడు.

"ఇక్కడ/జల్, జంగల్, జమీన్

ఏ ఆకును కదిల్చినా/వినిపించే గీత మది."

అంటూ ఆ సవ్వడిని వినిపిస్తున్నాడు. తను నడిచి వచ్చిన దారుల ఆనవాళ్లు వెతికి తెచ్చుకునే ప్రయత్నంగా కవ్వాల్, ఓరుగల్లు, కాకినాడలను తన అక్షరాల్లోకి పట్టి తెచ్చుకున్నాడు.

"నా ఊరికి/ నగరానికి మధ్య

విస్తరించిన రహదారి/నా కలల నేస్తం." అంటూ ఆ రహదారి వెంట సాగిన తన కలల్నీ, విస్తరించిన తన జీవితాన్ని గుర్తుచేసుకుంటున్నాడు.

ఈ కవితలు చదివాక మనకూ ప్రయాణ స్పృహ కలుగుతుంది. మన పయనాలు, మజిలీలు గుర్తుచేసుకుంటాం. ఇతను తెలంగాణా కన్నబిడ్డగా 'నా తెలంగాణా! కోటి రత్నాల వీణ/ అపశృతులతో విలవిల్లాడుతోంది'' అని ఆక్రోశించవచ్చుగాక. కానీ అక్కడ అదిలాబాద్‌లో ఉన్న కళాశ్రమం ఒక్క రవీంద్రశర్మ గారిదే గాక మనందరిదీ అనిపిస్తుంది ఆ కవిత చదివితే. అక్కడ గిరిజనం అయిన గోండుల కోసం గుండె దిగులును మోస్తుంది.

కానీ రవీందర్ గుజరాత్ భూకంపాన్నీ, సునామీనీ కూడా తన కష్టంగానే అనుభవించి పలవరించాడు. ఈ భూ ప్రపంచంలో కష్టంలేని చోటు వుండదని తెలుసు. అందుకనే గ్లోబలీకరణ లేని చోటుకోసం వెతుకుతూ ప్రయాణిస్తున్నాడు. అందుకే "అక్షరాల్లోకి ఒంపిన/ఊపిరే/ కవిత్వానికి చిగురు" అని తన కవితా నిర్వచనం తనే ఇచ్చుకున్నాడు. జీవన పథికుడిగా రవీందర్ సాగించిన ప్రయాణాన్ని ఇక అతని కవితల్లో చూడడానికి సన్నద్ధం కండి.

శేఫాలిక **డా.వాడ్రేవు వీరలక్ష్మీదేవి**

జేష్ఠపూర్ణిమ కాకినాడ

# పర్యావరణ కవిత్వానికి కొత్త చేర్పు

ఆత్మలోకంలో మనిషి చేసే సంచారానికీ, లోలోపలి ప్రపంచంలో వెల్లువెత్తే భావనా పరంపరకి కళాత్మకమైన వ్యక్తీకరణే కవిత్వం. ఈ లోపలి ప్రపంచం బయటి ప్రపంచంతో అనుసంధానమై వుంటుంది. బాహ్య ప్రపంచంలోని అనేకానేక సంఘటనలకు లోపల స్పందనలుంటాయి. ఆత్మలోకంలో సంచారమంటే అది వెలుపలి లోకంతో సంబంధం లేనిది కాదు. వెలుపలి వాతావరణాన్ని లోపలి చూపుతో వీక్షించడం. తనదైన దృష్టికోణంలోంచి అవాహన చేసుకొని ఆవిష్కరించడం. ముఖ్యంగా కవులు ఈ పని చేస్తారు. ప్రతిస్పందనలనేవి యథాతథంగా, వాచ్యంగా వుండవు. కేవల ఆవేశం, ఉద్వేగం మాత్రమే అభివ్యక్తిలో ప్రధానం కాదు. లోపలి, వెలుపలి ద్వారాల్లోంచి వెలువడే సంస్పందనలు కవిని మిగతా ప్రపంచంనించి ప్రత్యేకంగా నిలబెడతాయి.

తన అనుభవాల పరంపరనించి అభివ్యక్తమయ్యే రీతి అందంగా, కళాత్మకంగా, తమ హృదయాలకు దగ్గరగా వున్నప్పుడు పాఠకులు తాదాత్మ్యం చెందుతారు. తమ లోపలి ప్రపంచాన్ని కవి తనదైన భావనా పటిమతో వ్యక్తం చేస్తున్నాడన్న పులకింతకు లోనవుతాడు. ఇదిగో ఇలాంటి పులకింత, తాదాత్మ్యం కలుగుతుంది. గోపగాని రవీందర్ కవిత్వం చదువుతుంటే అనుభూతిలోని గాఢత, చూపులోని నిశితత్వం, దృక్పథంలోని పదును ఇతని కవిత్వానికి ప్రత్యేకతని సంతరించిపెట్టాయి. ఈ కారణంగానే రవీందర్ కవిత్వంతోపాటు

ప్రయాణిస్తూ పరవశులమవుతాం. కొన్ని సందర్భాల్లో ఆవేదనకు లోనవుతాం. జ్ఞాపకాల్లో తడిసి ముద్దవుతాం. చిన్నప్పటి పరిసరాల్లోకి వెళ్ళిపోతాం. ఆడిపాడిన వీథుల్లో సంచరిస్తాం. అంతుబట్టని వేగంతో సాగిపోయే జీవితాన తన అక్షరాలతో పాఠకుడిని జ్ఞాపకాల్లోకి, మూలాల్లోకి తీసుకెళ్ళే ఇంద్రజాలం ఇతని అక్షరాల్లో దాగిఉంది. అదే కొన్నిసార్లు విస్మయపరుస్తుంది. నేలనీ, ఊళ్ళనీ, చెట్లనీ, బాటల్నీ చూసి ముచ్చటపడటం, ఈ వీథుల్లో నడిచిన గుర్తుల్ని ఏరుకోడానికి ప్రయత్నించడం బాల్యాన్ని తలపిస్తుంది. శైశవాన్ని కోల్పోని కవికి మాత్రమే ఇది సాధ్యం.

జీవితపు వేగంలో పడి కొట్టుకుపోయి జ్ఞాపకాల్ని విస్మరించని కవికి మాత్రమే ఇలా స్పందించడం తెలుస్తుంది. ప్రతి ఉదయాన్నీ తాజాగా, అబ్బురంగా చూసి మురిసిపోయే తత్వమున్న కవి పొదిగే అక్షరాల్లో దాగివున్న లాలిత్యానికి రవీందర్ కవిత్వం అచ్చమైన దాఖలా. ముఖ్యంగా ఊళ్ళను స్మరించడం, తను నడిచిన ప్రాంతానికి ప్రణమిల్లడం, వాటి ఔన్నత్యాన్ని ఉదాత్తంగా వ్యక్తం చేయడం రవీందర్ కవిత్వంలో నాకు నచ్చిన సుగుణం.

అతని జీవనయానంలో అపురూపంగా నిలిచిపోయిన ప్రాంతాల గురించి "ఉట్నూర్... నా ఉట్నూర్" కవ్వాల్, ఓరుగల్లు మీద రాసిన ప్రేమగీతం, కాకినాడ" శీర్షికలతో రాసిన కవితలు హృదయాల్ని చెమరుస్తాయి. కవిలోని ఆర్ద్రమైన కంఠస్వరాన్ని చూపుతాయి. ఈ క్రమంలో ఆ ఊళ్ళే కాదు, అక్కడ నివసించిన మనుషులు, వారితోవున్న అనుబంధం, జీవితం తనకు ప్రసాదించిన అపురూపమైన వ్యక్తుల ప్రస్తావన వ్యక్తమయ్యాయి.

"రామప్ప శిల్ప సౌందర్యంలో
మా యవ్వన కాంతులు విరాజిల్లాయి
రమణను అందించిన రామప్పకు

ముక్కోటి వందనాలు" అంటూ తన జీవితానికి టర్నింగ్ పాయింట్‌ను ఇచ్చిన సందర్భాల్నీ, స్థలాల్నీ, సన్నివేశాల్నీ స్మరించడం కవి గుండెలోని ఆర్తికి ప్రతీక, తనని లాలించి, ఆడించిన ప్రాంతాలమీద వున్న మమకారం కారణంగానే బడినీ, చెట్లనీ కూడా తన కవిత్వావరణంలోకి తీసుకొచ్చి దృశ్యమానం చేస్తాడు.

"మా ఊరి బడి, మా ఊరి బోధివృక్షం" కవి అనుభవాల దృశ్యీకరణే కావచ్చు. కానీ పల్లె జీవితంతో సంబంధం వున్న ప్రతి ఒక్కరి అనుభవాలకి మంచి వ్యక్తీకరణ.

"పారేసుకున్న బాల్యం ముచ్చట్లను/దృశ్యకావ్యం చేస్తూ మా చెట్టు" (మా ఊరి బోధివృక్షం) అనే కవితాపాదాన్ని చూస్తే "మ్యాజిక్ రియలిజం కథలు" పేరిట మునిపల్లెరాజు ఒక చెట్టు గురించి రాసిన కథ గుర్తుకొస్తుంది. కాలక్రమంలో అనేకానేక సంఘటనలకు సాక్షీభూతంగా నిలిచిన చెట్టు గురించి మాట్లాడుతూ పల్లె జీవితంలోని పలు సన్నివేశాల్ని కవిత్వమయం చేసి దర్శింపజేయడం దీనిలోని ప్రత్యేకత. అయితే అలాంటి చెట్టును తెగనరికే దారుణం ఇవాల్టి వాస్తవం. కూర్చున్న కొమ్మను నరుక్కునే విధంగా మనుషుల్ని పురిగొల్పే గ్లోబలైజేషన్ పట్ల నిరసన ఇందులో దాగిఉంది...

అదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఉంటూ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రవీందర్ మనుషుల్నీ, ప్రకృతినీ ప్రేమిస్తాడు. నిలుచున్న చోట నించే ప్రపంచం పోకడల్ని పరికిస్తాడు. ప్రకృతిలోని పచ్చదనం అతణ్ణి తాజాగా ఉంచుతుంది. ఈ కారణంగానే కాబోలు అడవి, అడవిని నమ్ముకున్న గిరిజనం, వారికి దగ్గరలో నివసించడం రవీందర్ కవిత్వానికి గాఢతని చేకూర్చాయి.

అడవినీ, అడవిలో నివసిస్తున్న ఆదివాసుల జీవితాల్ని ఛిద్రం చేస్తున్న గ్లోబలైజేషన్ పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాడీ కవి.

"ఇప్పుడు

అడవి కుదించుకుపోతున్న నీలి నీడ

కరిగిపోతున్న బతుకులతో

కలవరపడుతున్న ఆదివాసులు!" అంటూ ఇవాళ్టి వాస్తవాల్ని చెబుతున్నాడు.

ఇప్పుడు కనిపిస్తుంది.

"చిగుర్చే అడవికాదు

ఆకు రాలిన ఎడారి"అంటాడు.

"రేల పాటలకు గంతుల్లేవు

ఆనవాళ్లు తప్ప అయినవాళ్లు లేరు

మిగిలింది ఒక్కటే

మనుగడ కోసం అన్వేషణ

గ్లోబలీకరణ లేని చోటుకోసం...!"

అని రవీందర్ నిఖార్సయిన ప్రకటన చేయడం విస్మయం గొల్పదు. ఇది అతనిలోని తిరుగుబాటుకు సంకేతం.

అడవుల్ని ధ్వసం చేసే 'అభివృద్ధి' కుట్రల మీద పెను నిరసన. 'మా అస్తిత్వం మాది, మా జీవితం మాది, మా నేల మాది' అని పలికే ఆదివాసుల పక్షాన నిలబడి గొంతు కలపడం ద్వారా మిగతా కవుల ప్రపంచానికి ఒక మెట్టున పైన నిలబడ్డారు రవీందర్. గ్లోబలైజేషన్‌ను మనకు అనువుగా ఉపయోగించుకోవాలే తప్ప దానిని నిరసించకూడదనే వాదనలున్నాయి కానీ దానిని ఆసాంతం తిరస్కరించాల్సిందేనన్న విస్పష్ట ప్రకటన చేయడం ఇతని ప్రత్యేకత. పచ్చని పరిసరాల మధ్య నివసించే కవి మాత్రమే పచ్చదనానికి చిచ్చుపెట్టే ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తాడు. ఈ కారణంగానే గ్లోబల్ కంపంతో శిథిలమయ్యే వృత్తుల్ని పరిరక్షించుకోవాలన్న 'కళాశ్రమం' రవీంద్రశర్మతో ఈ కవికి అనుబంధం ఏర్పడుతుంది.

ప్రకృతినీ, మనుషుల్నీ ప్రేమించేవారితో కళాకారునికి వుండే మానసిక బంధం బలీయమైంది. ఈ పోరాటాలలో మమేకం చెందడానికి దోహదం చేస్తుంది. ఈ సంపుటిలో 'మన స్వాతంత్ర్యం' శీర్షికన రాసిన దీర్ఘకవిత దీనికి తార్కాణం.

ఈ కవిత్వంలో బహుళపార్శ్వాలు, భిన్న ఇతివృత్తాలూ ఉన్నా స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వడం, గ్లోబలైజేషన్‌ని వ్యతిరేకించడం ప్రధాన అంశాలు. మార్కెట్ మాయాజాలం మనుషుల్ని కబళిస్తున్న నేపథ్యంలో తనని, తన మూలాల్ని కాపాడుకునే ప్రయత్నమే గ్లోబలైజేషన్‌కు సరైన ప్రతిఘటన. జ్ఞాపకాల్లోకి వెళ్ళడం. గతాన్ని తలపోయడం, గ్రామీణ జీవితపు సౌందర్యాన్ని దర్శించడం, పచ్చదనం కోసం పలవరింత ఇందులో భాగంగానే పరిగణించాలి. ఒక్కమాటలో చెప్పాలంటే పుడమిపై ఆకుపచ్చని లోకం కలకాలం నిలవాలన్న తపన ఈ కవిత్వానికి నేపథ్యం. కనుకనే పర్యావరణ కవిత్వానికి ఇది కొత్త చేర్పు.

**గుడిపాటి**

సంపాదకులు

'వార్త' ఆదివారం, హైదరాబాద్.

# ‘ఎదురు’చూపు

నీరాకే ఒక ఊరట

నిన్నుచూశాక ఇంకేం యాదికుండదు
నువ్వు నవ్వుతూ అడిగే ప్రశ్నకు
ఒక్కోసారి సీరియస్ జవాబియ్యాల్సి వస్తుంది
చిన్నప్రశ్నతో మొదలయ్యే మన మాటలు
పెద్దచర్చతో వేడెక్కి చల్లబడతాయి
మధ్యలో ‘చాయ’ విరామం
సాహిత్యంతో మొదలయ్యి
సామాజికంలోంచి రాజకీయార్థిక
వైయక్తిక విషయాలవరకు మన వస్తువులే!

పరస్పర ప్రశ్నల బరువు దింపుకున్నాక
అభిప్రాయాలను పంచుకున్నాక
మనసు దూదంత తేలికవుద్ది.
ఏదో చేయడానికి బలందొరికిందనిపిస్తుంది.

‘ఆకలయితలేదా?’ అన్న పిలుపుతో
‘ఆపని’ అయిపోయిందనిపించాక
మళ్ళీ కూర్చొని మాట్లాడుతుంటే
అదో అంతులేని అనంతమైన
ప్రవాహంలో ఈదులాడుతున్నట్లు
మనల్ని మనం ఎన్నిసార్లు మర్చిపోయామో!

రాజకీయాలకు మాత్రమే కాదు
సాహిత్యానికీ కుల మత లింగాలెందుకంటావు?
ఆర్థికసంబంధాలను మానవ
సంబంధాలతో అధిగమించాలంటావు
పురజనులనుమాత్రమే కాదు
గిరిజనులనూ చూడాలంటావు
కాకాపట్టడం కాని పనంటావు
కుండబద్దలు కొట్టినట్లు చెప్పాలంటావు

ఉదయపు లేత కిరణాలతో వచ్చే రవీ
మధ్యాహ్న మార్తాండుడవు అవుతావు
సాయంత్రం నీరెండవవుతావు
నాకగుపించకున్నా మరెక్కడో నువు
ప్రశ్నల కిరణాలను ప్రసరిస్తూనే ఉంటావు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=243**